పట్టణం రోల్ మోడల్‌గా కనిపించాలి

ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో

భద్రాచలం, మార్చి 23: పట్టణం ఒక రోల్ మోడల్‌గా కనిపించే విధంగా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ సిబ్బందిపై ఉందని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్, వైకుంఠధామం, యూబీరోడ్డులోని ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని పేర్కొన్నారు. పట్టణంతో పాటు వార్డుల్లో తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుల్లో వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. శ్రీరామ నవమి దగ్గరపడుతున్నందున పంచాయతీకి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణతోనే సంస్థకు పురోగతి

బీటీపీఎస్ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాల్

రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

మణుగూరుటౌన్, మార్చి 23: ప్రమాదాలను ముందుగానే గుర్తించి ఎటువంటి నష్టం జరుగకుండా నివారించడంతోనే సంస్థకు పురోగతి ఉంటుందని డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (తెలంగాణ) బి.రాజగోపాల్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో నిర్వహించిన జాతీయ భద్రతా ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మణుగూరు బీటీపీఎస్‌ను ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని, అందుకు ప్రతి కార్మికుడు అంకితభావంతో పనిచేయాలన్నారు. నిబద్ధతతో పనిచేస్తూ బీటీపీఎస్ పురోగతికి పాటుపడాలని, ఉద్యోగులు, అధికారులు, కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు బీటీపీఎస్ సీఈ బిచ్చన బహుమతులు అందజేశారు. అనంతరం రాజగోపాల్‌ను శాలువాతో సత్కరించారు. ఎస్ఈలు, డీఈలు, ఇంజినీర్ల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, అకౌంట్స్ సిబ్బంది, విజిలెన్స్ అధికారి రమేశ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT VUYURU
I.□.N□: 369/2022
I.□.N□. 370/2022
IN
O.S.NO:31/2019
BETWEEN:
BONTHU PRAMEELA
...PETITIONER/PLAINTIFF
V/S
BONTHU JOHN SUNDARA RAO
...RESPONDENT / DEFENDANT
NOTICE TO RESPONDENT NO.4
BONTHU PRAKASA RAO, S/o BONTHU JOHN SUNDARA RAO, R/o. KOTHAGUDEM, KHAMMAM DISTRICT, TELANGANA,
As per the orders of the Hon'ble court at VUYURU the summons of service of notice to you serving through publication and the above case is stands posted to 25-04-2024 for your appearance at 10:30 AM before the above Hon'ble court either you personally or through your representation or through your assignees or Advocates without fail incase of your non appearance on recording the same the above said case is decided by the above said Hon'ble court in your presumption and assumption. Hence this notice is giving for your appearance.
DATE OF ADJOURNMENT:25-04-2024
TIME: 10:30 AM
Sd/- PARAGATI RAVENDRA BABU
Advocate.
Kondapalli Municipality,
NTR District, AP- 521 228
Cell No. 9948194327

ప్రకటన
ఇందుమూలముగా నాకొడుకుయిన అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అశ్వారావుపేట బ్రాంచ్ వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని గడిదేశి శంకర్‌రావు, S/o: గడిదేశి వెంకటయ్య, వయస్సు : 28 సం॥లు, వృత్తి : ఉద్యోగి, నివాసం : ఇ.నెం. 4-55, వింజారం గ్రామము, కొండపల్లి, పశ్చిమగోదావరి జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాకు సంబంధం లేదు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, సుజాతనగర్ గ్రామ పంచాయితి పరిధిలో చేరిన, సుజాతనగర్ రెవిన్యూ గ్రామము యందు నేను మీకు విక్రయించిన ROR ప్రకారము సర్వే నెం. 903, ప్రస్తుత అడంగల్ పహాణీ దాఖలా సర్వే నె. 903 ఆ మిజమలె ప్లాటు నెం.11గల దాని మొత్తం విస్తీర్ణం: 197.33 చ॥గ॥ / 164.99 చ॥మీ॥, డాక్యుమెంట్ నెం. : 2095/2017 సదరు ఆస్తికి హద్దులు : తూర్పు : 20'.0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర : మాలోత్ దారాపత్ నందా గారి భూమి, ఉత్తరం : మాలోత్ భీమా గారి భూమి, దక్షిణం : ప్లాటు నెం. 12 గలది.
పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

విద్యుత్ వినియోగదారుల ఆందోళన

అధికంగా బిల్లులు వచ్చాయని అధికారుల నిలదీత

గతంలో రూ.576 బిల్లు, ఇప్పుడు రూ.1,867

ట్రన్స్‌కో అధికారులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, మార్చి 23 : గృహజ్యోతి పథకంతో ఉచిత విద్యుత్ బిల్లులు వస్తాయనుకుంటే గుండె గుబేల్ మనిపించేలా బిల్లులు రావడంతో బిల్లులు కట్టించుకునేందుకు వచ్చిన ట్రాన్స్‌కో అధికారులను వినియోగదారులు నిలదీసిన ఘటన మండలంలోని నారాయణపురంలో శనివారం చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి... ట్రాన్స్‌కో అధికారుల బృందం నాలుగు రోజుల క్రితం గృహ వినియోగదారుల ఇంటింటికీ వెళ్లి తీసిన బిల్లుల్లో ఎక్కువ మంది వినియోగదారులకు విద్యుత్ బిల్లులు వేలల్లో వచ్చాయి. గృహజ్యోతి పథకం ద్వార 200 యూనిట్ల విద్యుత్ వాడకం దారులకు పథకం వర్తించవలసి ఉండగా అటువంటిది లేకపోవడంతో బిల్లులు వసూలు చేసేందుకు వచ్చిన అధికారుల వద్దకు వచ్చి బిల్లులు చూపిస్తూ గ్రామస్తులు నిలదీశారు. గృహలక్ష్మి పథకం పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి 19 రోజులకు 323 యూనిట్ల విద్యుత్ వాడకం చేయగా రూ.,2515లు బిల్లు వచ్చింది. అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి గతనెలలో రూ.576.04లు రాగా ప్రస్తుతం రూ.1,867.04 వచ్చిందని అధికారులపై మండిపడ్డారు. బిల్లులు ఇలానే వస్తే రోడ్లపై ధర్నాలు చేయాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 200 యూనిట్ల వినియోగదారులు తెల్లకార్డు ఉంటే గృహజ్యోతి పథకానికి అర్హులని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని ఆరోపించారు.

ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడిన మెచ్చా

పెదవాగు ప్రాజెక్టులో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని వస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో ఆయన అధికారులను ఇలా ఎందుకు వచ్చిందని అడుగగా వారు వాడిన విద్యుత్‌ను మేము మిషన్ ద్వారా చూస్తామని ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ట్రాన్స్‌కో అధికారులు రామకృష్ణ, చంద్రశేఖర్ ఎమ్మెల్యేకు తెలిపారు. విద్యుత్ బిల్లులు అధికంగా వస్తే ఏఈకి దరఖాస్తు చేసుకోవాలని వినియోగదారులకు చెప్పారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం వల్ల ఎంపీడీవో కార్యాలయంలో గృహజ్యోతి పథకం దరఖాస్తులు తీసుకోవడం లేదని వివరణ ఇచ్చారు.

విద్యాసంస్థల్లో ముందస్తు హోలీ వేడుకలు

రంగులు పులుముకుంటున్న విద్యార్థులు

మణుగూరుటౌన్, మార్చి 23: మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు హోలీ వేడుకలను ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సహజ రంగులనే వాడి హోలీ జరుపుకోవాలన్నారు. మణుగూరు పట్టణం పైలెట్‌కాలనీలోని ఎక్స్‌లెంట్ హైస్కూలులో విద్యార్థులు రంగులు చల్లుకొని సందడి చేశారు. కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయన్నారు.

లక్ష్మీదేవిపల్లి, మార్చి 23: మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నీసా, ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ల శ్వేత, హెచ్ఎం జ్యోతిరాణి, జరీనాబీ, కల్యాణి, స్వప్న, శ్రీలత మాట్లాడారు. సహజసిద్ధమైన రంగులతో హోలీ వేడుకలు ఎలా నిర్వహించాలో విద్యార్థులకు వివరించారు.

గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

సుజాతనగర్‌లో సీమంతాలు

కొత్తగూడెం టౌన్/ పాల్వంచ రూరల్/ అశ్వారావుపేటటౌన్/ పినపాక/చండ్రుగొండ/ సారపాక/ టేకులపల్లి/ ఇల్లెందురూరల్, మార్చి 23: గర్భిణులు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని కొత్తగూడెం ఐసీడీఎస్ సీడీపీవో సలోమి, సూపర్‌వైజర్ రమాదేవి సూచించారు. వాటిని తీసుకోవడం ద్వారా వారు మరింత ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. పోషణ్ పక్వాడ్ ముగింపులో భాగంగా సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురం అంగన్‌వాడీ కేంద్రంలో చివరి రోజు శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి రోజూ ఆహారంలో ఆకూకూరలు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. పాల్వంచ మండలం జగన్నాథపురంలో జరిగిన పోషణ్ పక్వాడ్ ముగింపు కార్యక్రమంలో సీపీడీవో రేవతి మాట్లాడారు. పాల్వంచలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. అశ్వారావుపేట పట్టణంలోని బీఎస్ఆర్ నగర్, వికలాంగుల కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సీడీపీవో రోజారాణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. పినపాక మండల పరిధిలోని పినపాక, జానంపేట, బయ్యారంలో సీడీపీవో జయలక్ష్మి పాల్గొని బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు. చండ్రుగొండ రైతువేదికలో సీడీపీవో నిర్మలాజ్యోతి, బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు రైతువేదికలో సీడీపీవో ప్రమీల పాల్గొన్నారు. టేకులపల్లి మండలంలోని బోడు, మద్రాస్‌తండా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సామూహిక సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇల్లెందు మండల పరిధిలోని రాగబోయిన గూడెం పంచాయతీ, లక్ష్మీపురం గ్రామం అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు జ్యోతి, అన్నపూర్ణ పోషకాహారంపై అవగాహన కల్పించారు.

ముగిసిన గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మార్చి 23: జిల్లాలోని పోలీస్ సిబ్బందికి వారం రోజుల పాటు జరిగిన గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. శిక్షణ పూర్తి చేసుకున్న 150 మంది సిబ్బందితో ఎస్పీ రోహిత్‌రాజు శనివారం సమీక్షించారు. శిక్షణ అంశాల వివరాల గురించి, నేర్చుకున్న కొత్త విషయాలు, మెళకువల గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు, చెక్‌పోస్టుల వద్ద విధులు, వాహనాల ముమ్మర తనిఖీ, ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణకు ఈ ప్రత్యేక శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం రోజువారీ విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి తలెత్తుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) సాయిమనోహర్, ఆపరేషన్స్ ఆర్ఐ లాల్‌బాడబు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

బాధితుడికి పరిహారం ఇవ్వాలి

సెల్‌ఫోన్ కంపెనీకి వినియోగదారుల ఫోరం ఆదేశం

టేకులపల్లి, మార్చి 23: మండల కేంద్రానికి చెందిన గాడిపల్లి శ్రీకాంత్ అనే యువకుడు కొత్తగూడెంలోని ఓ సెల్ షాపులో రెడ్‌మీ కంపెనీకి చెందిన మొబైల్‌ను రూ.11వేలకు కొనుగోలు చేశాడు. కొన్న కొద్ది రోజులకే సెల్‌ఫోన్‌లో సమస్యలు రావడంతో మొబైల్ కొన్న దుకాణానికి వెళ్లి ప్రశ్నించాడు. ఫోన్‌కు వారంటీ ఉండడంతో దుకాణదారుడు కంపెనీ సర్వీస్ సెంటర్‌కు వెళ్లమని సలహా ఇచ్చారు. దీంతో బాధితుడు సర్వీస్ సెంటర్‌కు పలుమార్లు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోగా వారు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. దీంతో బాధితుడు ఖమ్మం వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. విచారణ జరిపి ఫోరం బాధితుడికి రూ.26,000 ఇవ్వాలని సదరు కంపెనీకి ఆదేశాలు జారీ చేసింది. దీనితో శ్రీకాంత్ సంతోషం వ్యక్తం చేస్తూ తనకు సహకరించిన న్యాయవాది ఎం.కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తం

'టాస్క్' శిక్షణ తరగతులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 23: స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. నందిని ఫౌండేషన్ ట్రైనర్ కే.జీవన్‌కుమార్ పాల్గొని విద్యార్థినులకు ఎతిక్స్, ఎఫెక్టీవ్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూలకు ఎలా ప్రిపేర్ అవ్వాలనే అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్ శారద, ఆశాజ్యోతి, సునీత పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలతోనే భద్రత

అశ్వారావుపేట, మార్చి 23 : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే జీవితాలకు భద్రత ఉంటుందని, రోడ్డు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని ఇంపాక్ట్‌కు చెందిన విశ్రాంతి ఆర్టీసీ డీపో మేనేజర్ జవ్వాది వెంకటేశ్వర బాబు స్పష్టం చేశారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో శనివారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రవాణా చట్టాలు, ప్రమాదాలకు గల కారణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

కనీస వేతనం అమలు చేయాలి

అశ్వారావుపేట, మార్చి 23 : కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. నాగేంద్ర, ఖాసీం, రాంబాబు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన తప్పనిసరి

చండ్రుగొండ, మార్చి 23 : కుష్ఠు వ్యాధిపై ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ప్రియాంక అన్నారు. శనివారం మద్దుకూరు శివారులోని గొత్తికోయల గ్రామాన్ని ఆమె సందర్శించారు.

రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, మార్చి 23: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో అంతరాలయంలోని మూలవరులకు అర్చకులు శనివారం ఉదయం స్వర్ణ తులసి పూజలు జరిపారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష వితరణ

దేవస్థానంలో నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి ఖమ్మం నగరంలోని ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన కొండపల్లి వెంకటేశ్వరరావు, రాధాదేవి దంపతులు ఆలయ అధికారులకు శనివారం రూ.లక్ష అందజేశారు.

'నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశా'

భద్రాచలం, మార్చి 23: భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఆనాడు కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. శ్రీనివాసరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

భద్రాచలం, మార్చి 23: ఇటీవల జరిగిన ఇల్లెందు ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో పొడుతూరి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ స్వగృహంలో శనివారం నాగేశ్వరరావుకు నియామక పత్రాన్ని అందజేశారు.

పాఠశాలకు క్యారంబోర్డు వితరణ

చుంచుపల్లి, మార్చి 23: తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యుడు దండమూడి రవీంద్ర విద్యానగర్‌కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.1,500 విలువైన క్యారంబోర్డును వితరణ చేశారు.

'టెట్ రుసుము తగ్గించాలి'

రామవరం, మార్చి 23: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు చేసుకునేందుకు పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలని మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఒక పేపర్‌కు రూ.200, రెండు పేపర్లకు రూ.300 ఫీజులుండగా దాన్ని ఇప్పుడు రూ.వెయ్యి, రూ.2 వేలకు పెంచారన్నారు.

దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

కొత్తగూడెం సింగరేణి, మార్చి 23: సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్‌లో దివ్యాంగులకు వారి రిజర్వేషన్ల ప్రకారం ఉద్యోగాలు కేటాయించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. ఈ మేరకు సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు.

'అంబేద్కర్ సెంటర్‌గా పిలవాలి'

కొత్తగూడెం అర్బన్, మార్చి 23: కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌ని అంబేద్కర్ సెంటర్‌గా వ్యవహరించడానికి చర్యలు తీసుకోవాలని మాలమహానాడు నాయకులు కోరారు. ఈ మేరకు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామిని శనివారం వారు కలిసి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

'ఆరోపణలపై దృష్టి సారించాలి'

మణుగూరుటౌన్, మార్చి 23: మణుగూరు ఏరియా సెక్యూరిటీ (ఎస్అండ్‌పీసీ) విభాగానికి అనుబంధంగా పనిచేసే ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల నియామకాల్లో సెక్యూరిటీ డిపాజిట్ పేరిట లక్షల రూపాయలు కాంట్రాక్టర్ వసూలు చేశాడని వస్తున్న ఆరోపణలపై సింగరేణి యాజమాన్యం దృష్టి సారించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు శనివారం ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం జె.వెంగళరావుకు వినతిపత్రం అందజేశారు. సింగరేణి నిర్వాసితులకు, ప్రభావిత ప్రాంతాల వారికి, సింగరేణి మాజీ ఉద్యోగుల పిల్లలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

మణుగూరుటౌన్, మార్చి23: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ శనివారం అన్నారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

త్రివేణిలో 'ఎర్త్ అవర్'

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 23: ఎర్త్ అవర్ సందర్భంగా త్రివేణి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఇంట్లో కొవ్వొత్తులతో గంటసేపు గడపడం ద్వారా పర్యావరణానికి మేలు చేయచ్చన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఇల్లెందు, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ అన్నారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూకల వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, గోపి, సంజీవరెడ్డి, నాగరాజు, రామ్‌చందర్ తదితరులున్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు పనిచేయాలి

కొత్తగూడెం అర్బన్/ పాల్వంచ, మార్చి 23: భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వంటి వీరుల ఆశయ సాధన కోసం నేటితరం యువతీ యువకులు పనిచేయాలని పీవైఎల్, పీడీఎస్‌యూ, బహుజన ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం, పాల్వంచల్లో శనివారం వేర్వేరుగా ఏర్పాటు చేసిన సభల్లో వారు మాట్లాడారు. తెల్ల దొరలకు వ్యతిరేకంగా 23 ఏళ్ల ప్రాయంలోనే భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు వీరోచిత పోరాటం చేసి అసువులు బాశారని గుర్తుచేశారు. ఆయా సంఘాల నాయకులు సంధ్య, జగదీశ్, శ్రీపాద సత్యనారాయణ చిటికెన ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 23 : అన్నపురెడ్డిపల్లి శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను శనివారం వైభవంగా ప్రారంభించారు. ఆలయంలో ఆరాధన, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అంకురారోపణం, యాగశాల ప్రవేశం, చతుస్థానార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో యజ్ఞాచార్యులు గిరిధరాచార్యులు ఆధ్వర్యంలో పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు ఆలయంలో పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేడు పర్ణశాల ఆలయంలో ప్రత్యేక పూజలు

పర్ణశాల, మార్చి 23: హోలీ పండుగను పురస్కరించుకొని పర్ణశాల ఆలయంలో సోమవారం ఉదయం 5 నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి రామయ్యను పెండ్లి కొడుకుగా అలంకరించి వసంతోత్సవం, జ్వాలా పార్థమి కార్యక్రమాలు నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమి పనులు ప్రారంభించారు. ముత్తయిదువలుల పసుపు దంచడం, తలంబ్రాలు కలిపే కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 4 గంటలకు స్వామివారి తిరువీధి సేవ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

ఆన్‌లైన్ బుకింగ్‌తో ఇసుక విక్రయాలు

ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ కృష్ణప్రసాద్

అశ్వారావుపేట రూరల్, మార్చి 23 : మండలంలోని నారాయణపురం పంచాయతీ జగన్నాథపురం పెదవాగు వద్ద ఆన్‌లైన్ ద్వారా ఇసుక విక్రయాలను తహసీల్దార్ కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక చౌకధరకు లభిస్తుందన్నారు. ఈ విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్‌గుడ్ గవర్నెన్స్ ద్వారా ఆధునాత సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జగన్నాథపురంలో ఇసుక రీచ్ ప్రారంభించామన్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరుకు ఇసుక రవాణ చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇసుక రవాణా చెల్లింపులు అన్ని ఆన్‌లైన్‌లో జరుగుతాయని, నేరుగా చెల్లింపులు లేవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మహేశ్వరి, ఎస్ఆర్‌వో రాము, గ్రామస్తులు ఉన్నారు.

పేలిన మందుపాతర : ఇద్దరు జవాన్లకు గాయాలు

కొత్తగూడెం క్రైం, మార్చి 23 : మందుపాతర పేలి ఇద్దరు జవాన్లకు గాయాలైన ఘటన శనివారం బీజాపూర్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకెళ్తే.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పీడీయా అటవీప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్